

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 198 | పేజీలు 13 | వెల 4/- | గురువారం 17 జూలై 2025


# పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఏపీ




- ఢిల్లీలో సీఐఐ సదస్సులో టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రాభివృద్ధికి 17 రంగాలపై 120 కీలక సిఫార్సులు
- పెట్టుబడులకు "ఎస్కార్టు సర్వీస్"తో మద్దతిస్తామని ప్రకటించిన సీఎం

- అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేస్తాం: సీఎం

- పారిశ్రామిక వికాసమే జాతి నిర్మాణానికి పునాది
- ఢిల్లీలో సీఐఐ సదస్సులో అధికారికంగా నివేదిక ఆవిష్కరణ
- రూ.30 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం

>>>2లో..

*స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు మార్గదర్శకంగా నిలిచే భవిష్యత్ ప్రణాళికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ఆవిష్కరించారు. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్ ఫోర్స్ తయారు చేసిన ఈ నివేదికలో 17 కీలక రంగాలకు సంబంధించి 120 సిఫార్సులు చేయగా, రాష్ట్రానికి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. అమరావతిని దేశానికి 'క్వాంటం వ్యాలీ'గా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.*

## ఏపీని క్రీడల హబ్‌గా అభివృద్ధి చేస్తాం

- సీఎం చంద్రబాబు నాయుడు
- అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్‌కు సీఎం విజ్ఞప్తి
- తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణ కేంద్రాల ప్రతిపాదన
- కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వినతి

3

## బనకచర్లపై కీలక ముందడుగు

- తెలుగు సీఎంల జల చర్చలు సఫలం
- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సాంకేతిక అంశాల పరిశీలనకు ప్రత్యేక కమిటీ
- 21వ తేదీ లోపు కమిటీ ఏర్పాటు
- రెండు రాష్ట్రాల అధికారులు, నిపుణులు సభ్యులు
- కేఆర్ఎంబీ అమరావతిలో, జీఆర్ఎంబీ హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయం
- రిజర్వాయర్ల అవుట్‌ఫ్లోలపై టెలీమీటర్లు ఏర్పాటు చేసేందుకు అంగీకారం
- శ్రీశైలం ప్రాజెక్ట్ రక్షణకు సమష్టి చర్యలకు రెండు రాష్ట్రాల అంగీకారం
- గోదావరి మిగులు జలాల వినియోగంపై సీఎం చంద్రబాబు స్పష్టత
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో చర్చలు
- మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు వెల్లడి

3




## ప్రజల కోసం మంత్రి లోకేష్ నిరంతర సేవ

4

- 67వ రోజు ప్రజాదర్బార్‌లో హామీల వరద
- సమస్యలు విన్నవించిన ప్రజలు

## మంగళగిరి ప్రజలకు శుభవార్త

- త్వరలో 2,000 మందికి ఇళ్లపట్టాలు
- టిడ్కో గృహాలకు స్థల సేకరణ, పార్కుల అభివృద్ధి
- ఇంటిగ్రేటెడ్ డ్రైనేజి, గ్యాస్, పవర్ ప్రాజెక్టుల వేగవంతం
- 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు నిర్మాణానికి పుష్
- ఎడ్వంచర్ ఎకో పార్క్‌కు ప్రణాళికలు సిద్ధం
- మోడల్ స్కూల్, లైబ్రరీ పనులు సెప్టెంబర్‌లో పూర్తి
- స్మార్ట్ స్ట్రీట్ బజార్, చేపల మార్కెట్ నిర్మాణ ఆదేశాలు
- వీధి లైట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన దృష్టి
- జ్యుయలరీ పార్క్, చెరువుల అభివృద్ధిపై సమీక్ష
- నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి లోకేష్

4


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి



Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా




# పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఏపీ

## - ఢిల్లీలో సీఐఐ సదస్సులో టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- **రాష్ట్రాభివృద్ధికి 17 రంగాలపై 120 కీలక సిఫార్సులు**
- **పెట్టుబడులకు "ఎస్కార్ట్ సర్వీస్"తో మద్దతిస్తామని ప్రకటించిన చంద్రబాబు**
- **అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేస్తాం: ముఖ్యమంత్రి**
- **పారిశ్రామిక వికాసమే జాతి నిర్మాణానికి పునాది**
- **ఢిల్లీలో సీఐఐ సదస్సులో అధికారికంగా నివేదిక ఆవిష్కరణ**
- **రూ.30 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం**

**ఢిల్లీ, జూలై 16(ఎల్లో సింగం):**
స్వర్ణాంధ్ర-2047 సాకారం అయ్యేందుకు భవిష్యత్ ప్రణాళికగా ఏపీ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. బుధవారం ఢిల్లీలో సీఐఐ నిర్వహించిన సమావేశంలో టాటాసన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందించింది. మొత్తం 120 సిఫార్సులను పొందుపరచి టాస్క్‌ఫోర్స్ బృందం ఈ నివేదికను రూపొందించింది. 17 రంగాలకు సంబంధించి అమలు చేయాల్సిన సిఫార్సులను టాస్క్‌ఫోర్సు ఇందులో నివేదించింది. ఏపీ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి నివేదిక ఆవిష్కరణ అనంతరం పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను రూపొందించిన టాస్క్‌ఫోర్స్ సభ్యుల్ని ముఖ్యమంత్రి అభినందించారు. మరోవైపు ఏపీలో వచ్చే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్కార్ట్ సర్వీసులు అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టిన పెట్టుబడులను రాష్ట్ర ప్రాజెక్టుగా భావించి ప్రభుత్వం చేయూత అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మూడు ఆర్థిక కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పరిశ్రమల్ని ప్రోత్సహించేందుకు అనుకూలంగా విధానాలు రూపొందించామని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వేగంగా అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విజన్ -2020 పేరిట తాను ఆవిష్కరించిన అభివృద్ధి ప్రణాళిక వాస్తవ రూపం దాల్చి నేడు ఆ ఫలితాలు చూస్తున్నామని అన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు చేశామని వెల్లడించారు.

### అంతర్జాతీయస్థాయి అభివృద్ధి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

అమెరికాకు సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశంలో అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే ఈ తరహా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే బెస్ట్ లివబుల్ సిటీగా రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. జాతి నిర్మాణంలో, సంపద సృష్టిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకమని అన్నారు. రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు, నైపుణ్యమున్న మానవ వనరులని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సర్క్యులర్ ఎకానమీతో స్వచ్ఛాంధ్ర దిశగానూ ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ అత్యుత్తమ విధానాలు అవలంబించటం వల్ల ఫలితాలను వేగంగా సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి పాలనా పరమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు. రాష్ట్రానికి కనీసం రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

### చంద్రబాబు గుడ్‌విల్‌తో పెట్టుబడులు: చంద్రశేఖరన్

టాస్క్ పోర్సు నివేదికలో ఏపీలో 17 రంగాలకు చెందిన పరిశ్రమలు ఏపి ప్రాంతాల్లో ఉండాలన్న అంశంపై సిఫార్సులు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ కో చైర్మన్, టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. ఏపీలో పుష్కలంగా ఉన్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని స్పష్టం చేశారు. ఏపీని అభివృద్ధి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని చంద్రశేఖరన్ అన్నారు. అందులో భాగంగానే ఏపీ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను సిద్ధం చేశామని తెలిపారు. చంద్రబాబుకు ఉన్న గుడ్‌విల్ ఏపీకి పెట్టుబడులు వచ్చేలా చేస్తుందన్నారు. అమరావతిలో ఏర్పాటు అయ్యే క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో టీసీఎస్ కూడా భాగస్వామిగా ఉందని, అది ఏర్పాటు అయితే దేశంలో ఒక ఎకో సిస్టం ఏర్పడుతుందన్నారు. ఏపీకి ప్రముఖ డేటా సెంటర్లు వచ్చేందుకు ఆస్కారం ఉందని అన్నారు.

# సాస్కి కింద రాష్ట్రానికి రూ.10,000 కోట్లు

- **రెవెన్యూ లోటు భర్తీపై 16వ ఆర్థిక సంఘం వద్ద సీఎం విజ్ఞప్తి**
- **అమరావతికి గ్రాంట్‌గా రెండో విడత సాయం కోరిన సీఎం**
- **పోలవరం సహకారానికి కేంద్రానికి కృతజ్ఞతలు**
- **కేంద్ర ఆర్థికమంత్రికి సీఎం చంద్రబాబు వినతి**

ఢిల్లీ (చైతన్యరథం): రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి(SASCI) కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ 16వ ఆర్థిక సంఘానికి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు.

### గ్రాంటుగా అమరావతికి రెండో విడత సాయం

అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# బనకచర్లపై కీలక ముందడుగు

- తెలుగు సీఎంల జల చర్చలు సఫలం
- బనకచర్ల ప్రాజెక్టుపై సాంకేతిక అంశాల పరిశీలనకు ప్రత్యేక కమిటీ
- 21వ తేదీ లోపు కమిటీ ఏర్పాటు
- రెండు రాష్ట్రాల అధికారులు, నిపుణులు సభ్యులు
- కేఆర్ఎంబీ అమరావతిలో, జీఆర్ఎంబీ హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయం
- రిజర్వాయర్ల అవుట్‌ఫ్లోలపై టెలీమీటర్లు ఏర్పాటు చేసేందుకు అంగీకారం
- శ్రీశైలం ప్రాజెక్ట్ రక్షణకు సమష్టి చర్యలకు రెండు రాష్ట్రాల అంగీకారం
- గోదావరి మిగులు జలాల వినియోగంపై చంద్రబాబు స్పష్టత
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో చర్చలు
- మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు వివరాలు



**ఢిల్లీ, జూలై 16(ఎల్లో సింగం):**

పోలవరం– బనకచర్ల ప్రాజెక్టుపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదంగా జరిగిందని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల మంత్రులు, సీడబ్ల్యూసీ అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు.

సమావేశం అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో మొదటిది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేసేందుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది.. తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ (కేంద్ర జలసంఘం) సీడబ్ల్యూసీ సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకునే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి.

మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ఎంబీ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (జీఆర్ఎంబీ) హైదరాబాదులోను ఉండేలా నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

అలాగే మరో ముఖ్యాంశమైన పోలవరం –బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక పైన, తెలంగాణ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాల పైన అధ్యయనానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక సాంకేతిక అంశాలు ముడిపడి ఉన్నందున..ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీ వేయాలని ఉభయ రాష్ట్రాలు నిర్ణయించినట్లు నిమ్మల స్పష్టం చేశారు. ఈ కమిటీలో ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన సాంకేతిక నిపుణులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉంటారని చెప్పారు. ఈ కమిటీ సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. కాలయాపన లేకుండా వచ్చే సోమవారం (21వ తేదీ) లోపునే కమిటీ నియామకం జరుగుతుందన్నారు. అలాగే గోదావరి నది నుంచి ఏటా సముద్రంలో కలసిపోతున్న 3000 టీఎంసీల నీటి వృథాపై కూడా కమిటీ ఆరా తీసి తమ నివేదికలో పొందుపరుస్తుందని మంత్రి రామానాయుడు చెప్పారు.

రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా తెలుగుజాతి ఒకటేనన్న స్నేహపూర్వక వాతావరణంలో ఢిల్లీ సమావేశం జరగటం గొప్ప శుభ పరిణామంగా మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు.

### వృథా జలాలు వాడుకునేలా బనకచర్ల

ఈ సమావేశంలో సుమారు గంటన్నరపాటు వివిధ అంశాలపై చర్చించారు. భేటీ ప్రారంభంలో సీఆర్ పాటిల్‌తో పాటు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాగా ఏపీ.. 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి. ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అజెండాలో చేర్చింది. ఇరు రాష్ట్రాలు తమ వాదనలను కేంద్రం ముందు వినిపించాయి.


ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిలో వందేళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలను వివరించారు. అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తుండగా బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామన్నారు. వృథాగా పోతున్న నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ధి చేకూరుతుందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ఏ రాష్ట్రానికీ ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని..11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ తాము అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. దిగువ రాష్ట్రంగా తమ పరిస్థితిని తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు.

సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు. భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.

# ఏపీ క్రీడల హబ్‌గా అభివృద్ధి చేస్తాం

## - సీఎం చంద్రబాబు

- అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్‌కు సీఎం విజ్ఞప్తి
- తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణ కేంద్రాల ప్రతిపాదన
- రాష్ట్రంలో స్పోర్ట్స్ ఎకో సిస్టం ఏర్పాటు కోసం కేంద్రంతో చర్చ
- ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025 ఏపీలో నిర్వహణకు పిలుపు
- కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం చంద్రబాబు వినతి



ఢిల్లీ, జూలై 16(ఎల్లో సింగం):

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో రెండో రోజు బుధవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు కేంద్రమంత్రికి సీఎం తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడల్లో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటల్లో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024–29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్–2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# ప్రజల కోసం మంత్రి లోకేష్ నిరంతర సేవ

## 67వ రోజు ప్రజాదర్బార్‌లో హామీల వరద - సమస్యలు విన్నవించిన ప్రజలు






**ఉండవల్లి, జూలై 16(ఎల్లో సింగం):**
విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు విన్నవించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

వ్యాపారంలో వాటా అంటూ ద్వారంపూడి అనుచరుడి మోసం

వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్పొరేషన్ లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్‌ను పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం గుండిమెడ గ్రామానికి చెందిన పులపా మంగమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని, విచారించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

తిరుపతి నుంచి తిరుమలకు పూలు తీసుకుని వెళ్లేందుకు టోల్ గేట్ పర్మిషన్ ఇవ్వాలని శ్రీబాలాజీ ఫ్లవర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత 30 ఏళ్లుగా పూల వ్యాపారం చేస్తున్నామని, 2023 నుంచి తమకు అనుమతులు నిలిపివేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రీకాకుళం జిల్లాలో మజ్జిగూడెం ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని హిరమండలానికి చెందిన గోళ్ల సింహాచలం విజ్ఞప్తి చేశారు. 2018లో ఎత్తిపోతల నిర్మాణం పనులు ప్రారంభించగా.. వైసీపీ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

డీఆర్డీయే, వెలుగు, చంద్రన్న బీమా కాల్ సెంటర్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీవీడబ్ల్యూవీ, వీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం జీతాలు నిలిపివేసిందని, తమకు పెండింగ్ జీతం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# మంగళగిరి ప్రజలకు శుభవార్త

## - త్వరలో 2,000 మందికి ఇళ్లపట్టాలు: మంత్రి లోకేష్

- **టిడ్కో గృహాలకు స్థల సేకరణ, పార్కుల అభివృద్ధి**
- **ఇంటిగ్రేటెడ్ డ్రైనేజి, గ్యాస్, పవర్ ప్రాజెక్టుల వేగవంతం**
- **31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు నిర్మాణానికి పుష్**
- **ఎడ్వంచర్ ఎకో పార్క్‌కు ప్రణాళికలు సిద్ధం**
- **మోడల్ స్కూల్, లైబ్రరీ పనులు సెప్టెంబర్‌లో పూర్తి**
- **స్మార్ట్ స్ట్రీట్ బజార్, చేపల మార్కెట్ నిర్మాణ ఆదేశాలు**
- **వీధి లైట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన దృష్టి**
- **జ్యుయలరీ పార్క్, చెరువుల అభివృద్ధిపై సమీక్ష**
- **నియోజకర్గ అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి లోకేష్**



**ఉండవల్లి, జూలై 16(ఎల్లో సింగం):**
మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్ట్ నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యికోట్ల రూపాయల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు మంత్రికి అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ స్కూల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, నూరుశాతం వీధిలైట్లపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్,

# గ్రామం ఏదైనా ఆదరణ ఒక్కటే

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 16**

శృంగావరపుకోట నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో భాగంగా గ్రామాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి పంచాయితీ ఏదైనా గ్రామం ఏదైనా ఘన స్వాగతం మంగళ హారతులతో స్వాగతం పలకడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రజలే ముందుగా ఎమ్మెల్యే కోళ్లకు తెలియపరిచి తెలియపరచడం పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే కోలాతో పాటు మిగిలిన నాయకులు కార్యకర్తలను కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించి నేటికి 15 రోజులు కాగా నేడు వేపాడ మండల కేంద్రం వేపాడ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలు ఘనస్వాగతం తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం పై ధీమా కల్పించడంతొ ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటికి రాష్ట్ర పీకల లోతు కష్టాల్లో ఉందని అభివృద్ధి కుంటుపడి అప్పుల ఊబిలో మొలగడమే కాకుండా ప్రజలకు ఏ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్న అప్పు కోసం చేయి చాచాల్సి వస్తుందని అటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విజయం సాధించిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారంగా ఒక్క ఏడాది కాలంలోనే పథకాలు అన్నీ అమలు చేసి కర్మగారాలు రాష్ట్రం వైపు చూసే విధంగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వేపాడ మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# రెడ్డి సంక్షేమ సంఘం సౌజన్యం తో టి. బి.

## రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ





**కలికిరిజూలై 16/ఎల్లో సింగం**

రెడ్డి సంక్షేమ సంఘం కలికిరి మండలం వారి సౌజన్యం తో కలికిరి మండలం లోని 15 మంది టి. బి. (క్షయ )వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లు బుధవారం మండల కేంద్రం లోని హెూటల్ ధరణి ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, అన్నమయ్య జిల్లా అదనపు డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ రమేష్ బాబు మరియు ఇతర సంఘ సభ్యులు పంపిణీ చేశారు. ఒక్కో పౌష్టికాహర కిట్ లో బెల్లం కేజీ, శనగ గింజలు అరకేజి, గోధుమ పిండి రెండు కేజీలు, రాగి పిండి కేజీ, ఆయిల్ అర లీటరు, కంది పప్పు అరకేజి, శనగలు అరకేజి మొత్తం రు 500/-విలువ గల సరుకులు ఒక నెలకు గాను ఇవ్వడం జరిగింది. ఇలా ఆరు నెలల పాటు ఇవ్వడం జరుగుతుంది అనీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 2027సంవత్సరానికి టి. బి. రహిత భారత్ నిర్మించాడానికి రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లవేళలా సహకరిస్తు ఉంటుందని సభ్యులు దొరబాబు రెడ్డి, అమరనాద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఇట్లమ్ సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. అదనపు డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుచు దాతలు ఇలా ముందుకు వచ్చి పౌష్టికహర కిట్స్ అందచేయడం హర్షనీయమని అన్నారు.జబ్బు వచ్చిన తరువాత భాద పడికంటే వ్యాధి పట్ల అవగాహన కలిగి ముందు జాగ్రత్తలు పాటి%శీ%చడం ముఖ్యమని అన్నారు. మేడి కుర్తి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ కావ్య గంధ మాట్లాడుచు ప్రతీ టి. బి. రోగి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని, వేళకు మందులు తినాలని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ టి. బి. రోగి పౌష్టికాహర కిట్స్ వారు మాత్రమే ఉపయోగించుకోవాళన్నారు. స్వచ్చ%శీ%దంగా టి. బి. రోగులకు పౌష్టికాహర చేయూత రెడ్డి సంక్షేమ సంఘం ఇవ్వడం అభినందనీయమని ఇలా దాతలు ముందుకు వచ్చి టి బి. రోగులను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి మాట్లాడుచు ప్రస్తుతం టి. బి. వ్యాధికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా అన్ని ప్రభుత్వ అస్పటల్ లో ఉన్నాయని ఎవ్వరు కూడా ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోరాదనీ అన్నారు. అనంతరం టి. బి. కరపత్రాలు రెడ్డి సంక్షేమ సంఘం వారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్ ఓ కృష్ణ కుమారి,టి. బి. సిబ్బంది భూపతి, ఆశా కార్యకర్తలు మరియు టి. బి. రోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగాఫస్ట్ ఏడీజే ఏపీపీ చంద్రశేఖర్ నీ సత్కరించిన శంకర్ యాదవ్



**తిరుపతి,జూలై 16/ఎల్లో సింగం**

చిత్తూరు జిల్లా కోర్టుల సము దాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా మద్దిపట్లపల్లి చంద్రశేఖర్ నాయు డిని నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది.ఈయన గతంలో జీపీ (గవర్న మెంట్ ప్లీడర్)గా పనిచేశారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర యాదవ్ ఆయనకు బొకే ఇచ్చి సాలువకప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఇంకా మంచి పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోధనుంజయులు, వాసు, సురేష్, అనిల్ మరియు ఆయనకు పలువురు న్యాయవాదుల శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

బొబ్బిలి నియోజక వర్గం పరిధిలో గల రామభద్రపురం జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ యువ నైపుణ్య దినో త్సవం - 2025 ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపా లనాయుడు మాట్లా డుతూ ప్రతి ఒక్కరి లోనూ ఒక నైపుణ్యం దాగుంటుందని,దానిని వెలికి తీయాలని అన్నారు. సాంకేతిక రంగంలో విప్లవాత్మ కమైన మార్పులను మనం స్వాగతించా లని తెలిపారు.ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు జరిగిందని ఐ.టి. ఇ న్స్ట్రక్టర్ కిరణ్, ఆ టోమోటివ్ ఇ న్స్ట్ర క్టర్ బంకపల్లి ప్రమీల లు తెలిపారు.ఈ సం దర్భంలో విద్యార్థుల కు, క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. డ్రాయింగ్, క్విజ్ పోటీలలో రేవంత్, చరణ్ తేజ,పావనీల కు ఆటోమోటివ్ రం గానికి సంబంధించిన పోటీలలో గెలుపొం దారు. ఐటీ రంగానికి సంబంధించిన పోటీ లలో ఎం శ్రీను, కే జానకేశ్వరి, వీ హాసి ని, గోపిక శ్రీవల్లి టీం బహుమతులు గెలు చుకున్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ టీ చర్లు కె.దాలినాయు డు,దమయంతి,త దితర ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# పులిగడ్డ టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

## పాసింజర్ ఆటోను ఢీ కొట్టిన కోడిగుడ్ల ట్రక్ ఆటో

**అవనిగడ్డలి జులై 16::ఎల్లో సింగం న్యూస్**



ఎదురుగా ఎదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొట్టుకోవడంతో ఆరుగురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమించటంతో మచిలీపట్నం తరలింపు.పులిగడ్డ 216 జాతీయ రహదారిలోని చెక్ పోస్ట్ కి ఇరువైపులా పండ్ల దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగిస్తూ ఉండడంతో వాహనదారులు దుకాణాల వద్ద నిలబడటంతో ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు.
ఈ ప్రదేశంలోనే గతంలో జరిగిన ప్రమాదంలో 6 నెలల పసిపాపతో సహా నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే అలాంటి మరో ఘటన జరగడం దురదృష్టకరం.ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి కారణం అవుతున్న సమస్యను గుర్తించి రోడ్డు ప్రమాదాల ఈ ప్రదేశంలోనే గతంలో జరిగిన ప్రమాదంలో 6 నెలల పసిపాపతో సహా నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే అలాంటి మరో ఘటన జరగడం దురదృష్టకరం.ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి కారణం అవుతున్న సమస్యను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో వైసీపీ నేతలను రప్పా రప్పా చేసేశారని టీడీపీ అబ్జర్వర్ కనపర్తి

**అవనిగడ్డలి జులై 16::ఎల్లో సింగం న్యూస్**

రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో వైసీపీ నేతలను రప్పా రప్పా చేసేశారని టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరిగింది. కనపర్తి శ్రీనివాసరావు విచ్చేసి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ వైసీపీ సభలో పేర్ని నానీ వ్యాఖ్యలపై స్పందించారు. బియ్యం అక్రమాల కేసులో ప్రభుత్వానికి రూ.కోటి రికవరీ కట్టిన పేర్ని నానీ కూడా మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కు భయపడి ఎన్నికల్లో పోటీ చేయని చరిత్ర పేర్ని నానీ కొడుకును పోటీకి దింపి ఘోర పరాజయం మూట కట్టుకున్నా ఇంకా ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహనరెడ్డికి, వైసీపీ నాయకులకు ప్రజల్లో తిరిగే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం క్వాంటం వ్యాలీ, పోలవరం, అమరావతి నిర్మాణాలతో ప్రగతి పథంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, టిడిపి అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబురావు, నాయకులు షేక్ మొగల్ మురాద్, విశ్వనాథుని మురళీమోహన్, బండే రాఘవ, దేగల రాఘవ, కంచర్ల ఆనంద్, విశ్వనాథపల్లి పాప, గుగ్గిలం శ్యాం కుమార్, అడపా శ్రీను, రావి రత్నగిరి, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి రామదాసు, మలిశెట్టి సత్యనారాయణ, లుక్కా వెంకట పిచ్చియ్య, ఉప్పాల ప్రసాద్, కర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గోదారి పరవళ్లు.. మురిసిన పైర్లు



**అవనిగడ్డలి జులై 16::ఎల్లో సింగం న్యూస్**

ప్రస్తుతం కేఈబీ కాలువలో గోదావరి-కృష్ణా నదుల సంగమం పట్టిసీమ నీటి విడుదలతో అవనిగడ్డ నియోజకవర్గ రైతుల మోముల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. పులిచింతల నుంచి 5వేల క్యూసెక్కులు, పట్టిసీమ నుంచి 7500 క్యూసెక్కులు ప్రస్తుతం వదులుతున్నారని జల వనరుల శాఖ ఈఈ రావెళ్ల రవికిరణ్ వివరించారు. 2023-24 సీజన్లో స్వల్పంగా గోదావరి నీరు వచ్చిందన్నారు. 2014-19లో అధిక భాగం గోదావరి నీరు దివిసీమ రైతులను ఆదుకుంది. గోధుమ వర్ణంలో ఉన్న గోదావరి నీరు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పొలాల్ని అలరిస్తోంది. దీంతో దివిసీమలోని పంట భూముల్లో వేగంగా వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాల్ని రైతులు పంటలు పండించడం ద్వారా నిరూపించనున్నారు.

## పొగాకు వ్యతిరేక సంతకాల ప్రచారం

## పొగాకుతో ఆరోగ్యానికి చేటు : ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాత్సవ


**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

పొగాకుతో ఆరోగ్యం పై చూపే దుష్ప్రభా వాలపై ప్రజల్లో అవ గాహన పెంపొందిం చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నా రు. పొగాకు నియం త్రణ కార్యక్రమం మాసోత్సవాల్లో బాగంగా పొగాకు వి నియోగానికి వ్యతిరే కంగా సంతకాల ప్ర చార కార్యక్రమాన్ని బుధవారం ఐటిడిఏ కార్యాలయంలో ప్రారంభించారు. ఇందుకు సంబంధిం చిన బ్యానర్ పై ముం దుగా ఆయన సంత కం చేసి అందరికీ పిలుపునిచ్చారు.అధికారులు,సిబ్బంది పొగాకు వినియోగాని కి వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈసందర్భంగా పిఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకర మైన జీవనశైలి ఆల వర్చుకోవాలని ఆరో గ్యానికి చేటు కలిగిం చే దుర అలవాట్లుకు దూరంగా ఉండాల న్నారు.ప్రస్తుత జీవన విధానంలో పొగాకు వినియోగాన్ని నియం త్రించాల్సిన ఆవశ్యక త చాలా ఉందని అ న్నారు,ఇప్పటికే పలు శాఖలు సమష్టిగా కృ షి చేస్తున్నాయని తెలియజేశారు. ప్రజలందరూ భాగ స్వాములై ఆరోగ్యక రమైన భవిష్యత్ త రాన్ని నిర్మించడంలో తోడ్పడాలన్నారు. సిగరెట్, బీడి, చుట్ట, ఖైనీ,గుట్కా మొదల గు పొగాకు ఉత్పత్తు ల వినియోగంతో ఎంతో మంది క్యాన్స ర్ మొదలగు ప్రాణాం తక వ్యాధుల బారిన పడుతున్నారని అ



న్నారు,అంతేకాక పర్యావరణంపై ప్ర భావం చూపుతుంద ని వీటిని నియంత్రిం చడంలో అందరూ భాగస్వాములు కా వాలని పిలుపునిచ్చా రు, ముఖ్యంగా యు వతరం ముందడుగు వేయాలని కోరారు. అనంతరం అందరిచే పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డి ప్యూటీ డీఎంహెచ్ఓ డా.కెవిఎస్ పద్మావ తి,ఎన్సీడి జిల్లా ప్రో గ్రాం అధికారి డా టి. జగన్ మోహనరావు, ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ, ప్రోగ్రాం అధికారులు డా రఘుకుమార్,డా కౌశిక్, క్వాలిటీ కన్స ల్టెంట్ డా రఘు, కౌన్సిలర్ భవాని, డెమో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని కి చదువు నిమిత్తం సాయం అందజేత



**మచిలీపట్నంలి జులై 16::ఎల్లో సింగం న్యూస్**

అమారావతి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కార్యాలయంలో కమీషనర్ చావలి సునీల్ గారి ఛాంబర్ నందు గుంటూరు జిల్లా లకు చెందిన సాయి లక్ష్మీ అనే పేద విద్యార్థినికి సునీల్ మరియు మచిలీపట్నం చెందిన ఆకూరి వీరరాజు, వారి కుమార్తె. ఆకూరి శ్వేత సహకారంతో రూ. 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. సాయి లక్ష్మి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఈ మధ్య కాలంలోనే విద్యార్థిని యొక్క తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. విద్యార్థిని చదువు నిమిత్తం ప్రథమ సంవత్సరం ఫీజుకు అయ్యే ఖర్చు రూ. 20,000 లను సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని కమీషనర్ చావలి సునీల్ తెలిపారు.

## మధ్యవర్తిత్వ రాజీ మార్గమే - రాజమార్గం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులకు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవడమే రాజ మార్గమని సీనియర్ న్యాయవాది మరియు లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు అన్నారు. బుధవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కక్షిదారులు, ప్రజలకు అవగాహన కొరకు మధ్యవర్తిత్వం దేశం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మధ్యవర్తిత్వం అనేది చట్టంలో ఒక భాగమని అన్నారు. రాజీ చట్టం 1996 ప్రకారం దేశంలో వివాదాలను పరిష్కరించడానికి ఈ చట్టం ఎంతగానో ఊయోగపడుతుందని తెలిపారు. ఇది మధ్యవర్తిత్వం, రాజీ ద్వారా వివాదాల




పరిష్కారాన్ని సులభతరం చేయడానికి ఒక చట్టబద్ధమైన రూపురేఖలను అందిస్తుందన్నారు. వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ ప్రక్రియను ఏర్పాటు చేస్తుందన్నారు. కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాల ను సామరస్యంగా పరిష్కరించడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గమని వివరించా రు. ఈ చట్టాన్ని 2015, 2019 లలో సవరణలు జరిగాయ ని,తద్వారా మధ్యవ ర్తిత్వ ప్రక్రియను మరింత సమర్థవం తంగా చేయడానికి దోహద పడుతోంద న్నారు.న్యాయస్థానాల కంటే మధ్యవర్తి త్వం ద్వారా వివాదా లను వేగంగా పరిష్క రించవచ్చునని సూ చించారు.న్యాయస్థా నాలకు వెళ్లకుండానే, శాంతియుతంగా, సమర్థవంతమైన మార్గంలో సమస్య లను పరిష్కరించ డానికి సహాయపడు తుందన్నారు.మధ్యవర్తిత్వం ద్వారా వి వాదాలను పరిష్క రించడానికి అయ్యే ఖర్చు న్యాయ స్థానా లలో అయ్యే ఖర్చుక న్నా తక్కువగా ఉం టుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వానికి సంబంధించి కరపత్రా లు, బ్యానర్ల ను ఏర్పాటు చేశారు. ప్యానల్ న్యాయవా దులు, పారా లీగల్ వాలంటీర్లు మధ్య వర్తిత్వంపై ప్రజలకు అవగాహన కలిగిం చారు.ప్రజలకు మ ధ్యవర్తిత్వానికి సం బంధించిన కరపత్రా లను పంపిణీ చేశా రు.పట్టణంలోని ఆర్టీ సీ బస్టాండ్,కలెక్టరే ట్, రైల్వేస్టేషన్,ము న్సిపల్ ఆఫీస్,పాత బస్టాండ్ ప్రాంతాలలో ఫ్లెక్సీలు, బ్యానర్ ల ను ప్రదర్శిస్తూ ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటి న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు జి.వెంకటరావు, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళ చోరీకి పాల్పడిన నిందితులు అరెస్టు

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

విజయనగరం 1వ పట్టణ, 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి లో రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళును అపహరించిన పాత నేరస్థుడు (ఎ-1) విజయనగరం పట్టణం వి.టి.అగ్రహారం, బీసీ కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పడాల రాము అలియాస్ డిజే ను దొంగిలించిన మోటారు సైకిళ్ళును విక్రయించడంలోసహాయవడిన (ఎ-2)ఆమదాలవలస మం డలం ముద్దాడపేట కు చెందిన ముద్దాడ నవీన్ అలియాస్ టై సన్ (19) ను అరెస్టు చేసి వారివద్ద నుండి 11రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్లును, 2 యమహా ఆర్ 15 మోటారు సైకిళ్ళును రికవరీ చేసినట్లుగా 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో బుధవారం నిర్వహించిన విలేక రుల సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకల్ జిందల్ మాట్లాడుతూ విజయనగరం 1వ, 2వ పట్టణ పోలీసుస్టేషను పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళు చోరీకి గురవుతున్నా యని తెలిపారు,వీటి కి కారకులైన వారిని అరెస్టు చేసేందుకు నిఘా పెట్టామన్నా రు.ఇందులో భాగం గా 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పె క్ట్ షీటు కలిగిన తోట పాలెం, వైఎస్ఆర్ న గర్ కు చెందిన ప్రస్తు తం వీటీ అగ్రహారం బీసీ కాలనీలో నివాసం ఉంటున్న (ఎ-1) ఉప్పడాల రాము అలియాస్ డిజేను అ రెస్టు చేశామన్నారు. గతంలో కూడా ఉప్పడాల రాము అలియా స్ డిజే పై బైకు చోరీ లకు పాల్పడినట్లుగా పలు కేసులున్నాయ ని తెలిపారు.నిందితుడు రాము ఇటీవ ల జైలు నుండి విడు దలైన తరువాత మ ళ్లి బైకు చోరీలకు పాల్పడ్డారన్నారు. ఎ-1 ఉప్పడాల రా ము వద్ద నుండి 7 మోటారు సైకిళ్ళను, ఎ-2 ముద్దాడ నవీన్ వద్ద నుండి 6 మోటా రు సైకిళ్ళును రికవరీ చేసామన్నారు.రికవ రీ చేసిన మోటారు సైకిళ్ళు విలువ రూ.26 లక్షలు ఉంటుందన్నారు. ఉప్పడాల రాము చోరీ చేసిన మోటారు సైకిళ్ళును శ్రీకాకుళం జిల్లా ఆముదావలస కు తీసుకొని వెళ్ళి అక్కడ ఎ-2 ముద్దా డ నవీన్ సహకారం తో విక్రయించే వాడ ని అన్నారు.1వ పట్టణ పోలీసు స్టేషనుకు చెందిన 10 కేసుల్లో 8 రాయల్ ఎన్ఫీల్డ్, 2 యమహా ఆర్ 15 బైకులుకాగా, 2వ పట్టణ పోలీసు స్టేష న్ కు చెందిన మూ డు కేసుల్లో మూడు రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళు ఉన్నాయన్నారు. వీటిని కోర్టు ఆదేశాల తో బాధితులకు తిరి గి అందించేందుకుచర్యలు చేపడతామ ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఎ-1 ఉప్పడాల రాము అలియాస్ డిజేను ఆర్టీసీ కాంప్లె క్సు వద్ద రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకి లుతో అరెస్టు చేసిన ట్లు ఎస్పీ తెలిపారు, విచారణలో అతడు ఇచ్చిన సమాచారం తో మిగిలిన బైకుల ను ఎ-2 ముద్దాడ న వీన్ ను అరెస్టు చేశా మని జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్ తెలిపారు.ఈ కేసులో క్రియాశీల కంగా విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాస రావు,సీఐ ఆర్.వి.ఆ ర్.కే.చౌదరి ఆధ్వర్యం లో పని చేసిన 1వ పట్టణ ఎస్ఐ సురేం ద్ర నాయుడు, హెచ్ సీ ఎ.రమణారావు, కానిస్టేబుల్ లు ఎన్.గౌరీశంకర్, పి.శివశంకర్, టి.శ్రీనివాస్, పి.మంజులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అభివృద్ధిని అడ్డుకోనేందుకు ప్రణాళికాబద్ధంగా అలజడి సృష్టిస్తున్న వైసీపీ

**అవనిగడ్డలి జులై 16::ఎల్లో సింగం న్యూస్**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ ప్రణాళికాబద్ధంగా అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ లు అన్నారు.. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు మాట్లాడుతూ గడచిన వారం రోజులుగా మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఖండించారు.. పేర్ని నాని పిచ్చిపట్టిన కుక్కలా మొరుగుతూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పిచ్చిపట్టిన వాడిలా జిల్లా అంతటా తిరుగుతూ చంద్రబాబు నాయుడు వయస్సు గురించి పచ్చి పచ్చి మాటలు మాట్లాడుతున్నారని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే చెప్పు దెబ్బలు తగులుతాయని హెచ్చరించారు.. గడచిన సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగుతోందని, గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో ఆశలు కోల్పోయిన యువత నేడు తమ భవిష్యత్ గురించి ధీమాగా ఉన్నారని అన్నారు.. రాష్ట్రంలో పెరుగుతున్న పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు చూసి ఓర్వలేక జగన్ రెడ్డి ప్రాంతానికి ఒక సైకోను రంగంలోకి దింపి అలజడులు చెలరేగేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను అయితే అరె ఒరే అంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని దిగమింగిన దొంగ పేర్ని నానీ అని, కోర్టుకు వెళ్లి నాట్ టు అరెస్టు ఆర్డర్ తెచ్చుకొని దమ్ముంటే అరెస్టు చేసుకోవాలని మాట్లాడటం విడ్డూరమని,




సంతలో తన్ని సందులో కాళ్ళు పట్టుకున్న చందంగా పేర్ని నాని వ్యవహారం ఉందని అన్నారు., రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ఎవరైనా సంతోషిస్తారని, అలాంటిది బిట్స్ ఫిలానీ వంటి సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే సామాజిక మాధ్యమాల్లో వైసీపీ ఆ పెట్టుబడులు అడ్డుకోవడానికి విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి వారిని ప్రజలు మళ్లీ లేవకుండా పార్టీని భూస్థాపితం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. కొడాలి నానీని, తనను సంవత్సం గడుస్తున్నా అరెస్టు చేయలేక పోయారంటూ పేర్ని మాట్లాడటం హాస్యాస్పదమని, అరెస్టు అయ్యేందుకు అంత తొందర ఎందుకని, చట్టప్రకారం పట్ట పగలే ఆ సరదా ప్రభుత్వం తీరుస్తుందని, మీలా అర్ధరాత్రి గోడలు దూకి నిరాధారమైన ఆరోపణలతో అరెస్టులు చేసే ప్రభుత్వం ఇది కాదని పరోక్షంగా హెచ్చరించారు.. ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు బండే శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు కర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# నేషనల్ డే ర్యాలీ నిర్వహించిన సర్పంచ్ రామస్వామి






**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై16**

శృంగావరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస మేజర్ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేషనల్ యాక్షన్ మంచేస్టెడ్ శానిటేషన్ ఎకనామిక్ కార్యక్రమం సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామ స్వామి,ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ముందుగా మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణము నుండి ప్రధాన రహదారుల్లో చెత్త రహిత పంచాయతీగా తీర్చిదిద్దె ఎందుకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు అనంతరం సర్పంచ్ రామ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్స్ మరియు గ్రామ పంచాయతీల లో వాహన చోదకుల ఆరోగ్య దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది జూలై 16వ తారీకున నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేడు పారిశుద్ధ్య కార్మికులకు వారికి కావలసిన ఉపకరణాలతోపాటు వారికి వైద్య పరీక్షలు కూడా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం. శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శైలజ, సానిటరీ సూపర్వైజర్ ఎం వి ఆర్ ఎల్ ఎస్ ప్రసాద్, మరియు మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

# రమేష్ ను సన్మానించిన పురపాలక చైర్మన్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

బొబ్బిలి పట్టణంలోని అగురువీధి కి చెంది న బొండపల్లి రమేష్ ఢిల్లీలో ఈమధ్య జరి గిన బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో పాల్గొన్న రమేష్ జూనియర్ క్లాసిక్ ఫి జిక్ విభాగంలో 4 వ స్థానం,మరియు జూ నియర్ మెన్ ఫిజిక్ విభాగంలో 5వ స్థా నం సాధించారు.ఈ సందర్భంగా బొబ్బిలి పురపాలక కార్యాల యంలో పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు బొండ పల్లి రమేష్ ను అభినందించి, దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పురపా లక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు మాట్లా డుతూ ముందు ముందు ఇంకా మరెన్నో పోటీల్లో పాల్గొని మంచి విజయాలను సాధించాలని పుర పాలక చైర్మన్ రాం బార్కి శరత్ బాబు ఆకాంక్షించారు. అలా గే బొబ్బిలి పట్టణాని కి మంచి పేరు ప్రఖ్యా తలు తీసుకురావాల ని అన్నారు.మరియు రాష్ట్ర స్థాయి, జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్ వెలగాడ. హైమావతి,6వ వార్డు మాజీ కౌన్సిలర్ సుం కరి సాయి రమేష్, 13 వ వార్డు ఇన్ ఛార్జ్ బి.శివ,16 వ వార్డు ఇన్



ఛార్జ్ రాయపురెడ్డి భాను తదితరులు పాల్గొ న్నారు.

# ఉపాధ్యాయుడిని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలి

## లక్షలాది రూపాయలు చీటీల పేరుతో తీసుకుని మోసం చేశాడు, విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహంతోనే మళ్లీ విధుల్లోకి

**ఘంటసాల:-జులై 16::ఎల్లో సింగం న్యూస్**

కోట్లాది రూపాయల సొమ్మును స్వాహా చేసి సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడిని విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహంతో మళ్లీ విధుల్లోకి చేర్చుకోవడం పట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

బుధవారం ఘంటసాలలో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ 2024 సంవత్సరం మార్చి నెలలో కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా ఘంటసాల మండలానికి చెందిన ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాసరావును సస్పెండ్ చేసింది.ప్రజల నుంచి లక్షలాది రూపాయలు చీట్టీల పేరుతో వసూలు చేసి సంవత్సర కాలం పాటు కనిపించకుండా వెళ్లిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును విధుల్లోకి తీసుకోవడం పట్ల బాధితులు విద్యాశాఖ అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 9 కోట్ల మేర వందలాదిమందికి నగదు చెల్లించాల్సి ఉండగా, వాటి విషయమై 2024లో సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహం, అంతమంది అండదండలతో మళ్లీ ఉద్యోగంలోకి చేరారని, డిస్పెనరీ కమిటీ రిపోర్టు లేకుండానే సస్పెన్షన్ ఎలా వ్యక్తి వేస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు దృష్టికి తీసుకువెళ్లామని, తక్షణమే ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాసరావును శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని కోరారు. బాధితులు డబ్బులు అడగడానికి వెళ్తే శ్రీనివాసరావు భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బాధితులు దోనేపూడి అహోబల రావు, వడ్లమూడి ప్రసాదరావు, పోతన వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, తలసిల రంగారావు, గొరిపర్తి రాజేష్, కే.కేశవ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య జిల్లాలోని ఉత్తమ కోఆపరేటివ్ పద్ధతులను అధ్యయనం చేసిన డి సీ సీ బీ చైర్మన్లు









**విజయనగరం జూలై 16: ఎల్లోసింగం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ (%ూూజూదీ%) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన 13 జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల చైర్మన్లుతో విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య డీసీసీబీ (%ణజజదీ%)లను సందర్శించారు. సహకార రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం, వాటి అమలులో విజయవంతమైన మార్గాలను తెలుసుకోవడం ప్రధాన ఉద్దేశంగా ఈ సందర్శన కొనసాగింది.బలహీన స్థితి నుండి విజయవంతమైన ప్రదర్శన వరకు ు అయోధ్య డీసీసీబీ మార్గయాత్రసంస్థ ఒకప్పుడు పెద్ద మొత్తంలో నష్టాలను మూటగట్టుకున్నప్పటికీ, క్రమంగా ప్రభుత్వ బలహీన స్థితి నుండి విజయవంతమైన ప్రదర్శన వరకు ు అయోధ్య డీసీసీబీ మార్గయాత్రసంస్థ ఒకప్పుడు పెద్ద మొత్తంలో నష్టాలను మూటగట్టుకున్నప్పటికీ, క్రమంగా ప్రభుత్వ సహకారం, పర్యవేక్షణలో లోపములు దిద్దుబాటు, బోర్డు మరియు నిర్వాహకుల చిత్తశుద్ధి సహా పలు పారదర్శక విధానాల పాటించటం వల్ల నష్టాల నుండి బయటపడింది. ఈ ప్రగతికి తోడ్పడిన ముఖ్య అంశాలు అయోధ్య డీసీసీబీ మార్గయాత్రసంస్థ ఒకప్పుడు పెద్ద మొత్తంలో నష్టాలను మూటగట్టుకున్నప్పటికీ, క్రమంగా ప్రభుత్వ సహకారం, పర్యవేక్షణలో లోపములు దిద్దుబాటు, బోర్డు మరియు నిర్వాహకుల చిత్తశుద్ధి సహా పలు పారదర్శక విధానాల పాటించటం వల్ల నష్టాల నుండి బయటపడింది. ఈ ప్రగతికి తోడ్పడిన ముఖ్య అంశాలు ఈ సందర్శనలో చైర్మన్ లకు వివరించారు.ఆర్థిక పునరుద్ధరణకు స్వతంత్ర ప్రణాళిక రూపొందించడం.ఆదాయ మార్గాలను విస్తరించడం సంక్షేమ పథకాలను వినియోగదారులకు సమర్థంగా చేరవేయడంప్రభుత్వ సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (%ూూజూ%) పునరుద్ధరణకు తగిన నిధుల వినియోగం.ప్రతినిధులు ప్రభుత్వ మద్దతుతో %ూూజూ% బలోపేతంపై ప్రత్యేకంగా అవగాహన పొందారు.

# కైకలూరు 118,119,121 వ బూత్ లలో సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం



**కైకలూరు ఎల్లోసింగం ప్రతినిధి**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 118,119,121 వ బూత్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి




" సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేషన్ కో -కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి చలసాని జగన్మోహనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,బంకపల్లి భాస్కరరావు,దైతగుంజ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

కూటమి ప్రభుత్వ పా లనలో ప్రజల చెంత కు సంక్షేమ ఫలాలు చేరవవుతున్నాయ ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నా రు.రామభద్రపురం మండలం చిట్టి సీతా రాంపురం గ్రామంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మంలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. అనంతరం ఇంటింటి కీ వెళ్లి కూటమి ప్రభు త్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభి వృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించా రు.ఎన్నికల సమ యంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమ లు చేస్తున్నామని తెలియజేశారు.త్వర లోనే మిగతా హామీ లను కూడా అమలు చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు మడక తిరుప తి,టీడీపీ రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు,రామ భద్రపురం మండలం పార్టీ అధ్యక్షులు కర ణం




విజయభాస్కర్, విజయనగరం పార్ల మెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి, క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**కురుపాం జూలై 16(ఎల్లోసింగం)**

పార్వతీపురం మన్యం జిల్లాకొమరాడ మండలంగుణదతీలేసు, కెమిశీల పంచాయితీల్లో లాబేసు, తులసివలస గ్రామాల్లో బుధవారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ఁ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే టీడీపీ నాయకులు కలిసి ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సాకారం కాబోతున్నట్టు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం



ద్వారా రైతులకు ఈనెలలో సాయం చేయనున్నట్టు చెప్పారు. అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్ రావు, నాయకులు దేవకోటి వెంకట్ నాయుడు, రాఘవ, హరిప్రసాద్, పొన్నూరు వెంకట నాయుడు, శ్రీకర్, భానుజీరావు, బత్తిలి శ్రీను, బలరాం, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం-దేశం కోసం



**సీతంపేట జూలై 16(ఎల్లో సింగం)**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు నేడు దేశ వ్యాప్తంగా "మధ్యవర్తిత్వం –దేశం కోసం" అనే కార్యక్రమం జిల్లాలో గల ప్రతికోర్టు పరిధిలో జరిపించాలి అని జిల్లా న్యాయసేవాసంస్థఅధ్యక్షులుఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా సంఘంఅధ్యక్షురాలు శ్రీమతి సి హెచ్ హరిప్రియబుధవారం నాడు పాలకొండ న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది, పోలీసు వారు, పారా లీగల్ వాలంటీరు లసముదాయంతో కోర్టునుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకుర్యాలీనిర్వహించారు.. మరియు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమమైన మార్గంఅని,కక్షిదారులకు మేలు చేకూరుతుందని,మధ్యవర్తిత్వం పైన ప్రతి ఒక్క పౌరుడుఅవగాహన కలిగి ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంచంద్రమౌళి, సబ్ ఇన్స్పెక్టర్ ప్రయోగమూర్తి,పాలకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీశామ్యూల్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చే కార్మికులకు 19 నెలలైనా జీతాలు ఇవ్వరా?

## పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు





రంపచోడవరం జూలై 16 (ఎల్లో సింగం ప్రతినిధి):

సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు 53 మంది తమకు రావలసిన 19 నెల జీతాలు ఇవ్వాలని గత తొమ్మిది రోజులుగా విధులు బహిష్కరించి రాజమండ్రి లాలాచెరువు సెంటర్లో గల రక్షిత మంచినీటి పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వద్ద తమకు న్యాయం చేయాలని సమ్మె చేస్తున్నా సరే ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా కాయాపన చేయడంపై సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. 100 గ్రామాలలో ప్రజలు సత్యసాయి పైప్ లైన్ ద్వారా వచ్చే మంచినీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రజలకు త్రాగునీరు అందించడం,త్రాగునీరు అందించే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. 19 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబ పోషణ ఏ విధంగా సాగుతుంది అని సంబంధిత అధికారులను సూర్యచంద్ర ప్రశ్నించారు. ఈ ఎస్ ఐ , పిఎఫ్ గత 25 నెలలుగా చెల్లించకపోవడం వలన అనేక సదుపాయాలను కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రజలకు ఉచిత తాగునీరు అందించాల్సిన ప్రభుత్వం సత్యసాయి త్రాగునీటి పథకానికి నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రతిసారి జీతాల కోసం రోడ్డుపై టెంట్ వేసి ఈ విధంగా నిరసన తెలిపితే గాని జీతాలురావు అనే ధోరణి నుండి కార్మికులకు శాశ్వత పరిష్కారం కల్పించి ప్రతినెలా జీతాలు వచ్చే ఏర్పాటు చేయాలని సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సంబంధిత పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు స్పందించి వీరి సమస్యను పరిష్కరించి తక్షణమే 90 గ్రామాలకు సత్యసాయి పథకం ద్వారా త్రాగునీరు అందించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు.జగ్గంపేట,రాజానగరం, రంపచోడవరం శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ లు బాధ్యత తీసుకొని సమస్య తక్షణం పరిష్కరించాలని సూర్యచంద్ర డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయని పక్షంలో సత్యసాయి మంచినీటి పథకం ద్వారా ఇబ్బంది పడుతున్న 100 గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళనలు, నిరసనల ద్వారా కార్మికులకు అండగా నిలుస్తామని తెలిపారు

# ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసంచిట్టిబాబు



**అవనిగడ్డలి జూలై 16::ఎల్లో సింగం న్యూస్**

పులిగడ్డ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన కూటమి నాయకులుఆత్మీయ పలకరింపుల మధ్య అవనిగడ్డ మండల పర్యటనలో ఉత్సాహంగా పాల్గొంటున్న యాసం చిట్టిబాబు, కూటమినేతలు... కులమత వర్గాలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తుందని చిట్టిబాబు అన్నారు.అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య కూటమి నాయకులు బుధవారం సాయంత్రం నిర్వహించారు. అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి నియోజవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గారి దృష్టిలో ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య డ్రైవ్ పక్కాగా చేపట్టాలి

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

జిల్లాలో పారిశుద్ధ్య డ్రైవ్ పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు.ఈ నెల 16వ తేదీ నుండి 30 వరకు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య డ్రైవ్ పోస్టర్లను మంత్రి సంధ్యారాణి సాలూరు లో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామం పారిశుద్ధ్య నిర్వహణలో ముందంజలో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రానున్న వర్షాకాలం లో వ్యాధులు వ్యాప్తికి, ప్రభలుటకుఎక్కువగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. అటువంటి పరిస్థితి నుంచి దూరంగా ఉండుటకు పారిశుద్ధ్య అత్యావశ్యమన్నారు. ప్రతి కుటుంబం పారిశుద్ధ్య అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున పూడికలు తీత కార్యక్రమం చేపట్టాలని తెలిపారు, బ్లీచింగ్ చల్లాలని, ఎక్కడా నీరు నిలువ లేకుండా తగు కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. గ్రామస్తులు పూర్తిగా అవగాహన పొందాలని ముఖ్యంగా దోమకాటుకు గురికాకుండా మలేరియా స్ప్రేయింగ్ చేయించుకోవాలని, దోమతెరలను వినియోగించాలని అదేవిధంగా నీటిని బాగా మరగకాచి చల్లార్చిన నీటిని తాగాలని,వేడి ఆహార పదార్థాలను తినాలని ఆమె అన్నారు. పంచాయతీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది ఆయిల్ బాల్ వినియోగించడం, ఫ్రైడే డ్రై డే గా పాటించడం చేయాలని చెప్పారు. పారిశుద్ధ్యంగా ఉండే ప్రాంతాలు గుర్తించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

### అన్నా కాంటీన్ ని సందర్శించిన ఎం ఎల్ సి



**కుప్పం ఎల్లో సింగం 16 జూలై**

%కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ ను బుధవారం తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ లిలిపరిశీలించడం జరిగింది. అన్న క్యాంటీన్ లోని భోజన సదుపాయాలను పరిశీలించి ప్రజలతో కలిసి భోజనంచేయడం జరిగింది.

## వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఎ ఎస్పీ



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో గల వన్ స్టాప్ సెంటర్ ను సహాయ పోలీస్ సూపరింటెం డెంట్ అంకిత సురా న, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత బుధవారం సందర్శించారు. కేం ద్రంలో రికార్డులు తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ అంది స్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డు లను పరిశీలించి పోస్కో బాధితురాల కు వన్ స్టాప్ కేంద్రం అందిస్తున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒన్ స్టాప్ కేంద్రంకు వచ్చే బాధితురాలకు ఇచ్చే షెల్టర్ వివరా లు, పోస్కో క్రింద అందిన నష్టపరిహా రం వివరాలు, ఇప్ప టి వరకు ఎంత మం దికి అందించిన తది తర వివరాలు తెలు సుకొన్నారు. కేంద్రం నుంచి ఇప్పటి వరకు అందించిన సేవల ప ట్ల సంతృప్తి వ్యక్తం చే శారు. పని చేసే ప్రదే శంలో మహిళల రక్ష ణ కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు, లోకల్ కంప్లైంట్ కమి టీల ఏర్పాటు కోసం తెలుసుకొన్నారు. జిల్లాలో ఇప్పటి వర కు 435 కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలి పారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీల నుండి ప్రతీనెల నివే దికలు తెప్పించుకో వాలని సూచించారు. మహిళలు కార్యాల యంలో నిర్భయంగా పని చేసుకునేలా ఇంటర్నల్ కమిటీలు పని చేయాలని తెలి పారు.ప్రీమేరిటెల్ కౌన్సిలింగ్ కోసం అ డిగి తెలుసుకున్నా రు. కొత్తగా పెళ్ళికి ముందు కౌన్సిలింగ్ చేయటం ద్వారా వివాహ వ్యవస్థ దృ ఢంగా ఉండేలా చే యాలని తెలిపారు. కాలేజీ చదువుతున్న విద్యార్థులకు అవగా హన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జన సందోహం ఉండే ప్రాంతంలో తల్లిపాలు ఇచ్చుకునేందుకు గదులు ఏర్పాటు గు రించి ఆరాతీశారు. అన్ని ప్రభుత్వ ప్రైవే ట్ సంస్థలలో ఇవి ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపా రు.భార్య, భర్తల మధ్య గొడవలకు కొత్త పద్ధతుల ద్వారా కౌన్సిలింగ్ జరిపి వారిని కలిసి ఉండే లా చేయాలని అన్నా రు. కొత్తగా నిర్మాణం చెయ్యటానికి కేటా యించిన వన్ స్టాప్ సెంటర్ స్థలం గూర్చి అడిగి వెంటనే నిర్మా ణ పనులు ప్రారంభం చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మహి ళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ పాల్గొన్నారు.

## ఘనంగా రామిశెట్టి జన్మదిన వేడుకలు





**ముదినేపలి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

ఘనంగా రామిశెట్టి జన్మదిన వేడుకలు మంచితననానికి మారుపేరు. మానవత్వానికి మరో పేరు అయినటువంటి నిరంతర సేవ తత్పరులు స్నేహశీలి మృదుస్వభావి,, పేదలపాలిటీ పెన్నిధి ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకులు అందరి ఆత్మీయుడు ముదినేపల్లి మండల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఏం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ముదినేపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల మరియు అన్ని గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రామిశెట్టి సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రామిశెట్టి సత్యనారాయణ దైవదర్శనానికి వెళ్లినప్పటికీ. ఆయన కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలును చరవాణి ద్వారా ఎంపీపీకి తెలియజేశారు అనంతరం పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు

## చీరాల మున్సిపల్ చైర్మన్ గా మించాల సాంబశివరావు ఎన్నిక

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

**(16 జులై, చీరాల, ఎల్లో సింగం)**

చీరాల మున్సిపల్ నూతన చైర్మన్ గా మీంచాల సాంబశివరావు ఎన్నికయ్యారు. బుధవారం చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికలలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చీరాల మున్సిపల్ చైర్ పర్సన్ గా 19 వ వార్డ్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు పేరు ప్రతిపాదించగా, స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బలపరిచారు. కౌన్సిల్ నుండి 26వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పులేటి శోభనా రెడ్డి ప్రతిపాదన చేశారు. 33 మంది కౌన్సిలర్లకు గాను మాజీ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు22 వ వార్డ్ కౌన్సిలర్ గాజుల ప్రశాంతి, వైసీపీ మద్దతుదారు 28 వ వార్డ్ కౌన్సిలర్‌కీర్తి వెంకటరావు కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేదు. తెలుగుదేశం కాంగ్రెస్ మద్దతుదారులైన 24 మంది కౌన్సిలర్ల మద్దతుకు తోడు ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు కలుపుకొని 26 ఓట్లతో మించాల సాంబశివరావు చైర్మన్ గా ఎన్నికయ్యారు. కౌన్సిల్ లో పాల్గొన్న వైసీపీ మద్దతుదారులైన ఆరుగురు కౌన్సిలర్లు నేను చాలా సాంబశివరావు అభ్యర్థిత్వాన్నితిరస్కరించారు. చైర్మన్ పీఠం కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న



పొత్తూరి సుబ్బయ్య ఈసారి కూడా చైర్మన్ పదవి దక్కకపోవడంతో అసహనంతో కౌన్సిల్ సమావేశం నుండి బయటకు వెళ్ళిపోయారు. చీరాల నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మించాల సాంబశివరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు.

## జాతీయ అవార్డు చీరాల కుప్పడం చేనేతలకు అంకితం.. కలెక్టర్ జె వెంకట మురళి

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా

**(16 జులై, బాపట్ల జిల్లా ప్రతినిధి, ఎల్లో సింగం )**

ఇటీవల కేంద్ర మంత్రులు చేతుల మీదగా జాతీయ అవార్డు తీసుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం మీడియాతో మాట్లాడారు.చీరాల కుప్పడం చేనేత చీరకు దేశంలోనే ప్రథమ స్థానం రావడం చాలా హర్షించదగ్గ విషయం అని... వందల సంవత్సరాలుగా లభించని గుర్తింపు ఈ సంవత్సరం లభించటం ఎంతో ఆనందదాయకమని కలెక్టర్ తెలిపారు.పొందిన జాతీయ అవార్డు చీరాల కుప్పడం చేనేతలకే అంకితం చేస్తున్నట్లు జాతీయ మీడియాతో తెలిపారు.ఈ శుభ సందర్భంగా బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా,కలెక్టరేట్ సిబ్బంది, రాజకీయ ప్రముఖులు,



పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ వెంకట మురళికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయాలి .. డిఐఓ జగన్మోహన్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**

పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధ క టీకాలు వేయాలని జిల్లా ఇమ్యూనైజేష న్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు.ఈమే రకు క్రిష్ణపల్లి లో టీకా కార్యక్రమాన్ని బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వయల్స్ ను పరిశీలించి ఉప యోగించిన తేదీల ను నమోదు చేయా లన్నారు.ఎంత మం దికి టీకాలు వేశారు, వారి గడువు తేదీల ను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో నిర్దేశించిన టీకాలను గడువు దాటక ముం దే పూర్తి చేయాలని ఆదేశించారు.టీకా వివరాలు యువిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో అదే రోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం అంగన్వా డీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ బరువు,ఎత్తు,స్తితి అక్కడ ఉన్న పరిక రాల ద్వారా గమనిం చి రికార్డులో నమో దు చేసిన వివరాల తో పరిశీలించారు. పోషకాహార లోపంతో గుర్తించిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్ఆర్సీ లో చేర్చాల ని సూచించారు.కేం ద్రంలో



పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమియాల్జిస్ట్ డా కౌశిక్, డెమో సన్యా సిరావు,వైద్య సిబ్బం ది శిరీష, నిర్మల, అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం




**కుప్పంఎల్లో సింగం 16 జులై**

ఎం ఎఫ్ సి ఒకేషనల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో, కే సి హాస్పిటల్ , కుప్పం వారి చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో 450 విద్యార్థులు పరీక్షించుకున్నారు . అదేవిదంగా డా . శిల్ప చైతన్య విద్యార్థులకు ఆరోగ్య విద్య పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరన్ మరియు లయన్స్ క్లబ్ అడ్వైసర్ మాట్లాడుతూ ఈ రోజులో యువత ఆరోగ్య కరమైన ఆహారం మరియు శారీరక వ్యాయాయం కొరవడింది, తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తడం వలన చదువులపై ప్రభావం పడుతుంది కావున ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేసారు మరియు సాయి



మాతతద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తడం వలన చదువులపై ప్రభావం పడుతుంది కావున ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేసారు మరియు సాయి మాత సేవ ట్రస్ట్ జగదీశ్ బాబు కే సి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ వైద్య శిబిరానికి డా. కొండా రెడ్డి , డా . వినయ్ , లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం , సెంథిల్ , ప్రసాద్ , చరణ్ , శ్రీనివాస్ మూర్తి, గంగాధర్ , లియో ఫ్యూచర్ క్లబ్ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏఆర్ ఎస్ఐ కుటుంబానికి అండగా జిల్లా ఎస్పీ

## 42 లక్షల భీమా చెక్కును ఏఆర్ ఎస్ఐ కుటుంబానికి అందజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

- అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటు
- సంపూర్ణ రావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం
- ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపండి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం- జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

(16 జులై, బాపట్ల జిల్లా ప్రతినిధి, ఎల్లో సింగం)

అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఏమ్. సంపూర్ణ రావు ఇటీవల ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ. 42 లక్షల భీమా చెక్కును జిల్లా ఎస్పీ మృతుని సతీమణి శ్రీమతి మార్తమ్మ గారికి బుధవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు పృథ్వీరాజ్, కుమార్తె మౌనిక చదువుల గురించి ఆరా తీశారు. కుటుంబానికి అందవలసిన బెనిఫిట్లు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఇతర ప్రభుత్వ, పోలీస్ శాఖ నుండి మంజూరయ్యే ఇతర బెనిఫిట్లు వీలైనంత త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంపూర్ణ రావు 1991లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, వివిధ పదోన్నతులు పొంది చివరిగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఆయన అకాల మరణం పోలీస్ శాఖకు తీరనిలోటని, ఆయన సేవలు ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో



భాగంగా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ద్విచక్ర వాహనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలన్నారు. ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ భీమా నగదు చీరాల మండలంలోని గవినివారిపాలెం శాఖ యూనియన్ బ్యాంకులోని పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ విజయసారది పర్యవేక్షణలో వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్ సంబంధిత బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలతో సమన్వయం చేసి, భీమా నగదు వేగంగా బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయసారది, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్, మృతుని సోదరుడు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో పీ4 గ్రామసభలు జరగాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

ప్రజల మధ్యలో పీ4 గ్రామసభలు జరగాల ని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీ 4 సర్వే, పారిశుధ్య కార్యక్రమంపై అధికా రులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అట్టడుగు వర్గంలోని నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే పీ 4 కార్యక్రమం లక్ష్యమని అన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శితో సమన్వయం చేయాలని అన్నారు. కుటుంబంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే బంగారు కుటుంబాలు ఎంపిక జరిగిందని, ఎంపిక కాబడిన జాబితాలను ఆయా గ్రామ సచివాలయ, మండల స్థాయిలో ప్రదర్శించాలని తెలిపారు. గ్రామసభలను నిర్వహించి ఆ జాబితాలో అభ్యంతరాలను స్వీకరించాలని ఆదేశించారు. గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహించరాదని, ప్రజల మధ్యలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ విషయమై ముందుగా గ్రామంలో చాటింపు వేయించి, ఇంటింటికీ తెలియ జేయాలని అన్నారు. వచ్చిన అభ్యంతరాలపై సమగ్రంగా రీసర్వే జరిపి, తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. తొలగించ వలసిన బంగారు కుటుంబాలతో పాటు కొత్తగా నమోదైన కుటుంబాల జాబితాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమం కార్యక్రమం బాగా జరగాలని, ప్రతీ గ్రామంలో పారిశుధ్యం చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో పారిశుధ్యం




చేపట్టిన పంచాయతీల వివరాలను సంబంధిత యాప్లలో నమోదు చేయాలన్నారు. పనిచేసి, నమోదుకాని పక్షంలో పనిచేయనట్లు అవుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చెత్తను తొలగించడమే కాకుండా నీటి పరీక్షలు, ట్యాంకుల పరిశుభ్రత, దోమల నిర్మూలన చర్యలు వంటివి చేపట్టాలని అన్నారు. ఈ శనివారం స్వర్ణంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రణాళిక శాఖ కన్సల్టెంట్ అమిత్ గుప్తా పీ4పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అసుతోష్ శ్రీవాస్తవ, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి,డ్వామా, డిఆర్డిఏ, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్ర రావు, ఎం.సుధారాణి, డా. టి.కనకదుర్గ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి. కరుణాకర్, ఎంపీడీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా బలం: మంత్రి అచ్చెన్న

అద్దంకి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించారు. సంతమాగులూరులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, రైతుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మద్దతు ధరలతో రైతులను ఆదుకుంటున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన నాయకులకు మంచి పదవులు లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో తాను, చంద్రబాబు నాయుడు రాజకీయ కక్షతో జైలు పాలయ్యామని ఆరోపించారు. జగన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని, ప్రజలు ఆయనను తిరస్కరించారని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ప్రజల తీర్పు అని చెప్పారు. ఎన్నికల హామీలను అమలు చేస్తుండటం, ఫించన్ల పెంపు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తోందన్నారు. గతంలో జగన్ మద్యం ద్వారా వేల కోట్లను దోచుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.


# ఫోరమ్ ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు విజయవంతం

మందడం::ఎల్లో సింగం న్యూస్



గుంటూరు జిల్లా మందడం:: పత్రికలు,సోషల్‌మీడియాకు ధన్య వా దములు:ప్రత్తిపాటి నరస రావు ఎటలో ఆదివారం జరిగిన ఫోరమ్ ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సువిజయవంతం అయ్యిందని, కృషి చేసిన పత్రికలకు, యూట్యూబ్ ఛానెల్స్ కు , జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలకు, ప్రత్యేకించి మహిళలకు ఫోరమ్ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ధన్యవాదములు తెలియజేశారు. మంగళ వారం విడుదల చేసిన ఒకప్రకటనలో మీటింగ్ కు పలు రాజకీయ పార్టీల నేతలు, స్థానిక ఎమ్మెల్యే డాక్టరు చదలవాడ అరవింద బాబు, ఎఫ్ ఆర్టీఐ జాతీయ కమిటీ విచ్చేసి గ్రాండ్ సక్సెస్ చేసారని కొనియాడారు ముఖ్యంగా పలు జిల్లాల పత్రికల్లో ఫోటోలతో వార్తలు ప్రచురించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పత్రికలు ఫోటోలతో పతాక శీర్షిక లతో ప్రచురించటం ఫోరమ్ ఫర్ ఆర్టీఐ చేస్తున్న కార్యక్రమాలకు నిదర్శనంగా చెప్ప వచ్చున్నారు. సంస్థ అవగాహన కల్పించటం, ప్రజల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి నిదర్శనంగా ప్రత్తిపాటి చంద్రమోహన్ పేర్కొన్నారు. నీతి నిజాయితీ గా న్యాయ బద్ధంగా సంస్థ ను బలోపేతం చేస్తున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులు స్వచ్ఛందంగా తమ పత్రికలలో ప్రచారం చేస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు జర్నలిస్ట్ లకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.

# టిడ్కో గృహాలను సందర్శించిన చైర్మన్





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

పార్వతీపురం మన్యం జిల్లాలో గలసాలూరు లో టిడ్కో గృహాలను టిడ్కో చైర్మన్ వి అజయ్ కుమార్ బుధవారం సందర్శించారు. గృహ సముదాయం కోసం నిర్మితం అవుతున్న మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ను తనిఖీ చేశారు. అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. గృహాలను త్వరలో లబ్ధిదారులకు అందించుటకు చర్యలు చేపట్టామన్నారు. అన్ని సౌకర్యాలు ఉండుటకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులు సహకారం అందించి పనులు పూర్తి కావడానికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పి యశస్వి, టిడ్కో ఉప కార్యనిర్వాహక ఇంజినీరు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవీపట్నం మండలం లో తెలుగుదేశం పార్టీ లో వర్గ పోరు కొనసాగుతుందని మరొక సారి స్పష్టం అయింది వెన్నుపోటు రాజకీయాలు మొదలయ్యాయి

**. దేవీపట్నం జూలై 16 (ఎల్లో సింగం ప్రతినిధి):**

ఇప్పటి వరకూ కొనసాగిన మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ మాకు వద్దు అంటూ ఇందుకూరు లో ఒక చోట సమావేశం అయ్యి,, కొంతమంది మాజీ మండల ప్రెసిడెంట్ లు మొదలుకొని ఆశావాహులుగా ఉన్నటువంటి వ్యక్తులు అందరూ మాట్లాడుకొని చివరి వరకూ ఇద్దరి ( గోళ్ళ చంటిబాబు,కీర్తి గంగరాజు ) మధ్య ఆగిన ప్రెసిడెంట్ పదవి చివరకు ఒకే ఒక వ్యక్తిని గోళ్ళ చంటి గారు ని ఫైనల్ అనుకొని అందరూ బయటకు వచ్చారు... అదే రోజు సాయంత్రం ఒక పెద్ద మనిషి %ంఓ% వాళ్లకు ఎలా ఇస్తారు అని ఫోన్ సంభాషణ కూడా చెయ్యడం జరిగింది.... ఉదయం లేచి అతనితో తిరిగిన వారే చివరకి వచ్చే సరికి %ంఓ% అంటూ చెప్పడం చాలా విడ్డురంగా ఉంది...గతం లో కూడా వంతల రాజేశ్వరి బుజ్జి బాబునీ దొడ్డిదారిలో మండల ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంలో అలాగే ఒక చోట సమావేశం ఏర్పాటు చేసి ఆవిడకు ఏం తెలుసు అంటూ అప్పట్లో అదే వ్యాఖ్యలు చేశారు...

ఆరోజు కూర్చుని మాట్లాడుకొని, ఈరోజు ఏకగ్రీవం ఎలా అంటారు అన్న మాట కోసం ఇలా చెప్పడం జరుగుతుంది.

రోజు ఆసవాహులుగా ఉన్న వ్యక్తులు

1. అడబాల వీరభద్రరావు (దేవారం)
2. మాగాపు బాబురావు (ఇందుకూరుపేట)
3. మెహర్ బాబా గౌడ్ (చిన రమణయ్యపేట)
4. కీర్తి గంగరాజు (రావిలంక)
5. గోళ్ళ చంటిబాబు (ఇందుకూరుపేట)
6. దాకారపు సత్య నారాయణ (పెద భీంపల్లి)
7. జొన్నల శ్రీనివాస్ (శరభవరం)

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

## ఐటిడిఏ పివో సి యశ్వంత్ కుమార్ రెడ్డి

**సీతంపేట జూలై 16(ఎల్లో సింగం)**

సీతంపేట ఐటిడిఏపరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులపాఠశాలలు, ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలనిఐటిడిఏ పీవోసి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన అన్ని పాఠశాలలహెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్లు, పీడీలతోజూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించెం అన్నారు.ఈసందర్భంగా పివో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లుశుభ్రంగా ఉండాలని అన్నారు. ఆర్వో ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులకు వేడి నీరు అందించాలన్నారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థు ఆరోగ్యం ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదు అన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వచ్చే జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా మలేరియా జ్వరం వచ్చినట్లయితే వెంటనే సమీప ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు.ఎక్కడైతే మలేరియా పాజిటివ్ వస్తుందో వెంటనే ఐటిడిఎ కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి. చిన్నబాబు, డీడీఅన్నదొర, అన్ని పాఠశాలల హెచ్ఎంలు,డిప్యూటీ వార్డెన్లు, పీడీలు పాల్గొన్నారు.

# ఆరో వార్డు నవిరిలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**

పార్వతీపురం పట్టణంలోని ఆరో వార్డు సవిరి ప్రాంతంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు వందలాది మంది యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర గత ఏడాది కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ఇంకా చేయాల్సిన కార్యక్రమాల గురించి ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలన గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత గొప్పగా సాగిందని పేర్కొన్నారు. తెల్లవారుజామునే ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేసి తమకు తామే సాటిగా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందని, చంద్రబాబు మాత్రం పదవి చేపట్టిన ఉత్తర క్షణంలో 3000 పెన్షన్ 4000 కు 5000 పెన్షన్ 10000 కు 10000 పెన్షన్ 15 వేలకు పెంచి వృద్దులు, వికలాంగులు, దివ్యాంగుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని వెల్లడించారు. ప్రతి నెల ఒకటో తేదీన అందరికీ పెన్షన్లు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే తల్లికి



వందనం పేరుతో ప్రతి ఇంట్లోనూ పిల్లలందరికీ 15000 చొప్పున తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ చేశారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అమరావతి పోలవరం పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామం చేయనున్నామని తెలియజేశారు. గ్రామాల్లో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు 207 మంది విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను పంపిణీ

**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**

శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు వివిధ సందర్భాలలో శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు ఇచ్చిన పుస్తకాలు మరియు పెన్నులను ఈరోజు పట్టణంలో గల జొన్నగుడ్డి ప్రభుత్వ పాఠశాల, ఎరుకులపేట లో గల ప్రభుత్వ పాఠశాల మరియు కొనిసి వీధిలో గల ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులకు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు పంపిణీ చేయడం జరిగింది.





# “ చిన్నం వెంకటేశ్వరరావు నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు







ఏలూరు జిల్లా కైకలూరు మండలం తామరకొల్లు లో ది 15-7-2025 వతారీఖున తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, తామరకొల్లు గ్రామపంచాయతీ వార్డు మాజీ సభ్యులు కీ:శే “ చిన్నం వెంకటేశ్వరరావు “ గారు మరణించినారు.వారి పార్థీవ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు గంగుల వెంకట నరసమ్మ,గ్రామ టిడిపి అధ్యక్షులు దొడ్డాకుల నాంచారయ్య,ప్రధాన కార్యదర్శి గొల్కొండ రాజేష్ కూర్మ నవీన్ బాబు,గంగుల పోతురాజు,కాళ్ళదారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గొట్టాపు గౌరీశ్వరి పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

టీడీపీ సీనియర్ నాయకుడు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు సతీమణి గౌరీశ్వరిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పరామర్శించారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన గౌరీశ్వరి గురించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర గొట్టాపు వెంకట నాయుడు నివాసానికి వెళ్లి గౌరీశ్వరి ని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# గవర్నర్ స్థానానికే వన్నెతెచ్చే గొప్ప వ్యక్తి అశోక్ గజపతి రాజు

- ఏసీనియర్ నాయకుడికి సముచిత గౌరవం దక్కేలా చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం





విజయనగరం తేదీ:16ఎల్లోసింగం న్యూస్

లివిజయనగరం ప్రముఖులు మణి వర్మ %ఢ%రేమాపేట జనసేన పార్టీ ఇంచార్జి శనపతి నాగరాజు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ను గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమించ డం చాలా ఆనందంగా ఉందని మణి వర్మ %ఢ% శనపతి నాగరాజు అన్నారు.మంగళవారం విజయనగరం అశోక్ గజపతి రాజు బంగళాలో కలిసి దుస్సాల్వ కప్పి అభినందించారు అనంతరం ఎల్లో సింగం ప్రతినిధితో మాట్లాడారు. ఈసందర్భంగా మణి వర్మ మాట్లాడుతూ సీనియర్ నాయకుడి కి సముచిత స్థానం దక్కడంలో కీలక భూమిక పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం నిజంగా తెలుగు జాతికే గర్వకారణ మని అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్, వాణిజ్యశాఖ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్ లో ఆర్థిక, రెవెన్యూ మంత్రిగా, మోదీ హయాంలోనే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప అనుభవజ్ఞుడు అశోక్ గజపతిరాజు అని చెప్పారు.36 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంతో పాటు, వ్యక్తిగత జీవితంలో నూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చిన మానవతా వాది. పూసపాటి రాజ వంశీయుల పేరు ప్రతిష్ఠలు, గౌరవమర్యాదలు మరింత ఇనుమడించేలా వారి పూర్వీకులు చేపట్టిన ప్రతి కార్యాన్ని నేటికీ నిర్విరామంగా కొనసాగిస్తున్న గొప్ప వ్యక్తి అని నాగరాజు తెలిపారు.తనకున్న అనుభవం ప్రజా సమస్యలు, పరిపాలనపై ఉన్న అవగాహనతో అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికే వన్నె తీసుకొస్తారనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు" అని నాగరాజు స్పష్టంచేశారు. రఘు వర్మ, సాయి వర్మ, అభిలాస్ వర్మ, గజపతి రాజు గారి అభిమానులు పాల్గొన్నారు

# అశోక్ గజపతిరాజు ను కలిసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

గోవా గవర్నర్ గా నియమితులైన మాన్సస్ ఛైర్మన్, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయనగరం అశోక్ బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పూసపాటి అశోక్ గజపతి రాజు ను నీతికి, నిజాయితీకి అశోక్ గజపతి రాజు మారుపేరని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.అశోక్ గజపతి రాజు తో పాటు విజయనగరం ఎమ్మెల్యే అతిథి పాల్గొన్నారు..

# తహసిల్దార్ కార్యాలయానికి జే కేసిటి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఇన్వర్టర్ వితరణ




రంపచోడవరం(కూనవర జులై 16( ఎల్లో సింగం ప్రతినిధి):

కూనవరం తహసిల్దార్ కార్యాలయానికి జే కే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ రూ 20'000 విలువైన ఇన్వర్టర్ ను తహసీల్దార్ కె. శ్రీనివాసరావు కు గురువారం అందజేశారు.కొన్ని రోజుల క్రితం తహసిల్దార్ శ్రీనివాస్ జమాల్ ఖాన్ ను ఫోన్ లో సంప్రదించి కూనవరం మండలం లో వరదల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి విధులకు తీవ్ర ఆటంకం గా ఉంటుందని ప్రజలకు సకాలంలో సేవలు అందించలేక పోతున్నామని వరదల సమాచారం కూడా ప్రజలకు చేరా వేసేందుకు విద్యుత్ సౌకర్యం చాలా అవసరమని అందుకు గాను ప్రజా సౌకర్యార్థం ఒక ఇన్వర్టర్ ను ట్రస్ట్ ద్వారా అందజేయాలని కోరడమైనది. జమలా?న్ సానుకూలంగా స్పందించి ఇన్వర్టర్ ను అందజేసినారు. తహసిల్దార్ శ్రీనివాస్ జమలా?న్ కు ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏం డి జహంగీర్,పి. సాల్మన్ రాజు.నటరాజ్, రసూల్.ఆర్.వో జల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# దేవీపట్నం మండల అధ్యక్షులు గా గోళ్ళ చంటి బాబు నాయకత్వంను కోరుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

- మండలంలో పూర్తి మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు
- మండలం అభివృద్ధి చెందాలంటే అందర్నీ కలుపుకొని వెళ్ళే చంటిబాబుకి అవకాశం ఇవ్వాలి
- చంటిబాబు నాయకత్వంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో దూసుకెళ్తామని ధీమా వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు



దేవీపట్నం జులై 16( ఎల్లో సింగం ప్రతినిధి):

రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం ఇందుకూరుపేటకు చెందిన గోళ్ళ చంటిబాబు తెలుగుదేశం పార్టీలో సుమారు 28 సంవత్సరాల నుండి టిడిపి పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ పార్టీకి కష్టపడుతూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో సీనియర్ నాయకుడు గోళ్ళ చంటిబాబు పాత్రా చాలా ప్రశంసనీయమైనది.పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, ప్రజల పట్ల,కార్య కర్తల పట్ల ఆయనకున్న సేవాభావం ప్రశంసనీయం. పార్టీ అధిష్టానం ఇచ్చే ప్రతి కార్యక్రమంలో సీనియర్ నాయకులను కార్యకర్తలను కలుపుకొని చురుగ్గా పాల్గొని పార్టీ గౌరవాన్ని, కార్యకర్తల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ నేపథ్యంలో దేవీపట్నం మండలానికి లిలిటిడిపి మండల అధ్యక్షుడు లిగా గోళ్ళ చంటి బాబు గారిని నియమించడం వల్ల పార్టీకి మరింత లాభం చేకూరుతుంది. యువతను ఆకర్షించడంలో, పార్టీ ఆవిర్భావాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో ఆయనకు ఉన్న నాయకత్వ గుణాలు పార్టీ విజయం నకు దొహధపడుతున్నాయితెలుగుదేశం పార్టీ భవిష్యత్తు పట్ల ఆశావహంగా ఉన్న ప్రతి కార్యకర్త,గోళ్ళ చంటిబాబు అన్న నాయకత్వాన్ని అభినందిస్తూ, ఆయనకు ఈ బాధ్యత ఇవ్వాలని మండల తెలుగుదేశం పార్టీ క్యాడర్ మొత్తం ఏకదాటి పైకి వచ్చి ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. తెలిపారు

# చంద్రబాబు కోసం దుర్గమ్మకు తలనీలాలు సమర్పించిన టీడీపీ కార్యకర్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు గురైన సమయంలో, ఆయన క్షేమంగా జైలు నుంచి బయట పడాలని కోరుకుంటూ ఒక టీడీపీ కార్యకర్త భావోద్వేగంతో చెప్పులు తొడవకుండా దీక్ష చేపట్టిన ఘటన కలకలం రేపింది. అప్పట్లో "బాబు గారు విడుదలయ్యే వరకూ చెప్పులు తొడగను" అనే సంకల్పంతో ఆయన దీక్షలో ఉండిపోయారు. బెజవాడ కనక దుర్గమ్మతల్లి వద్ద తలనీలాలు సమర్పించాలనే మొక్కు చేసుకున్నట్లు ఆ కార్యకర్త తెలిపారు. మొక్కు నెరవేరిన నేపథ్యంలో, ఇటీవల శనివారం నాడు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి తలనీలాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ, "బాబు గారు ఎల్లప్పుడు ప్రజాసేవలో ఉంటూ ప్రజల కష్టాలను పరిష్కరిస్తూ, వారికి అండగా నిలవాలి. ఆయురారోగ్యాలతో నిండిన జీవితాన్ని గడపాలి" అని తాను అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు.

# కుప్పం మండలం పొన్నంగూర్ గ్రామంలో అకస్మాత్తుగా బావిలో పడిపోయిన ఆవు



కుప్పం రూరల్ జులై 17 ( ఎల్లో సింగం)

కుప్పం మండలం మల్లన్నూరు పంచాయతీ పొన్నంగూర్ గ్రామంలో రాజు కొడుకు శ్రీనివాస్ వారి యొక్క హెచ్ఎఫ్ ఆవు ఇవింటి వెనకాల ఉన్న స్థావరంలో కట్టి ఉంచడం జరిగింది పటాకాలు కాల్చిన శబ్దానికి భయపడి పక్కన ఉన్నటువంటి నీళ్లు లేని బావిలో పడిపోవడం జరిగింది ప్రమాదవశాత్తు వాటిలో నీళ్లు లేదు రాళ్లు రప్పలు లేకుండా పోవడం ఆవుకు ఎటువంటి గాయాలు లేవు అక్కడ ఉన్నటువంటి గ్రామస్తుల స్పందించి ఫైర్ రెస్క్యూటీమ్ కి సంప్రదించగా వెంటనే స్పందించిన రెస్క్యూటివ్ కుప్పం నుండి పొన్నంగూరు కు 15 నిమిషాల్లో చేరుకుని ఆవుని చాకచక్యంగా తాడులు బిగించి నెమ్మదిగా వెలుపలకి తీయడం జరిగింది ఫైర్ ఆఫీసర్ నేతాజీ ఆధ్వర్యంలో పురుషోత్తం నాయుడు ఎల్ఎఫ్ జి సుబ్రమణ్యం డిఓపి కే రఘుపతి మరియు గ్రామస్తులు కూడా సహాయపడి చాకిచెక్కింగా ఆవును బయటకు తీయడం జరిగింది ఆవు యజమాని ఆంధ్రప్రదేశ్ ఫైర్ రెస్క్యూ టీం కి కృతజ్ఞతలు

రెస్క్యూటివ్ కుప్పం నుండి పొన్నంగూరు కు 15 నిమిషాల్లో చేరుకుని ఆవుని చాకచక్యంగా తాడులు బిగించి నెమ్మదిగా వెలుపలకి తీయడం జరిగింది ఫైర్ ఆఫీసర్ నేతాజీ ఆధ్వర్యంలో పురుషోత్తం నాయుడు ఎల్ఎఫ్ జి సుబ్రమణ్యం డిఓపి కే రఘుపతి మరియు గ్రామస్తులు కూడా సహాయపడి చాకిచెక్కింగా ఆవును బయటకు తీయడం జరిగింది ఆవు యజమాని ఆంధ్రప్రదేశ్ ఫైర్ రెస్క్యూ టీం కి కృతజ్ఞతలు తెలిపారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in